G-2

Booklet Code **A**

**Time : 3 Hours** **Marks : 100**

**Instructions :**

(i) *One* mark will be awarded for every correct answer. There are no negative marks.
సరైన ప్రతీ జవాబుకు ఒక మార్కు కేటాయించడం జరుగుతుంది. ఎటువంటి రుణాత్మక మార్కులు లేవు.

(ii) Choose the correct or most appropriate answer from the given options to the following questions and darken, with Blue/Black Ball Point Pen the corresponding digit (1), (2), (3) or (4) in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately provided to you.
దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె (1), (2), (3) లేదా (4) వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల వృత్తాన్ని నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్ను ఉపయోగించి నింపవలెను.

---

1. The device used to accelerate charged particles is
(1) Gyroscope (2) Cloud chamber (3) Electroscope (4) Cyclotron
ఆవేశిత కణాలను త్వరితం చేయడానికి ఉపయోగించే పరికరం
(1) గైరోస్కోప్ (2) క్లౌడ్ చాంబర్ (3) ఎలక్ట్రోస్కోప్ (4) సైక్లోట్రాన్

2. Frequency band of FM broadcast is
FM ప్రసారం యొక్క పౌనఃపున్య పట్టీ
(1) 88-108 kHz (2) 88-108 MHz
(3) 540-1600 MHz (4) 540-1600 kHz

3. Due to which property of matter, soap bubbles are spherical in shape?
(1) Viscosity (2) Young's modulus
(3) Surface tension (4) Elasticity
ద్రవ్యం యొక్క ఏ ధర్మం కారణంగా, సబ్బు బుడగలు గోళాకారంలో ఉంటాయి?
(1) స్నిగ్ధత (2) యంగ్ గుణకం
(3) తలతన్యత (4) స్థితిస్థాపకత

4. The change in the frequency of the sound heard by an observer due to the relative motion between the source of sound and the observer is known as
(1) Zeeman shift (2) Raman shift
(3) Stark shift (4) Doppler shift
శబ్ద జనకం మరియు పరిశీలకుడి మధ్య సాపేక్ష చలనం కారణంగా పరిశీలకుడు వినే ధ్వని యొక్క పౌనఃపున్యంలో మార్పును ఏమంటారు?
(1) జీమన్ విస్థాపనం (2) రామన్ విస్థాపనం
(3) స్టార్క్ విస్థాపనం (4) డాప్లర్ విస్థాపనం



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

5. In a house 2 electric bulbs of each 100W power are used 6 hours a day. What is the total number of units of electricity consumed in the month of April 2022 in this house?

ఒక ఇంట్లో ఒక్కొక్కటి 100W సామర్థ్యం గల 2 విద్యుత్ బల్బులు రోజుకు 6 గంటలు ఉపయోగించబడుచున్నాయి. ఈ ఇంట్లో ఏప్రిల్ 2022 నెలలో వినియోగించబడిన మొత్తం విద్యుత్ యూనిట్ల సంఖ్య ఎంత?

(1) 72 (2) 12 (3) 18 (4) 36

6. The de Broglie wavelength of an electron of mass $9.1 \times 10^{-28}$ g travelling with a speed of $3.641 \times 10^{6}$ ms$^{-1}$ approximately (in m) is

$3.641 \times 10^{6}$ ms$^{-1}$ వేగంతో ప్రయాణించే $9.1 \times 10^{-28}$ g ల ద్రవ్యరాశి గల ఎలక్ట్రాన్ డిబ్రోలి తరంగదైర్ఘ్యము (m లలో) సుమారుగా

(1) $2.0 \times 10^{-8}$ (2) $2.0 \times 10^{-10}$

(3) $4.0 \times 10^{-8}$ (4) $4.0 \times 10^{-10}$

7. According to molecular orbital theory the correct bond order values of species $NO^{+}$, $O_2^{-}$ and $CO^{+}$ respectively is

అణు ఆర్బిటాల్‌ల సిద్ధాంతం ప్రకారం $NO^{+}$, $O_2^{-}$, $CO^{+}$ జాతుల సరియైన బంధక్రమ విలువలు వరుసగా

(1) 3.0, 2.5, 1.5 (2) 1.5, 3.0, 2.5

(3) 2.5, 1.5, 3.0 (4) 3.0, 1.5, 2.5

8. Observe the following compounds

$NH_4OH, N_3H, HOCl, HCN, Na_2SO_4, Na_2CO_3, KCN, KOH, NH_4Cl$

The number of acids, bases and salts in this list is respectively

క్రింది సమ్మేళనాలను పరిశీలించండి

$NH_4OH, N_3H, HOCl, HCN, Na_2SO_4, Na_2CO_3, KCN, KOH, NH_4Cl$

ఈ లిస్ట్‌లో ఉన్న ఆమ్లాలు, క్షారాలు మరియు లవణాల సంఖ్య వరుసగా

(1) 3, 2, 4 (2) 3, 4, 2 (3) 2, 3, 4 (4) 2, 4, 3

9. Purest form of commercial iron is

(1) Wrought iron (2) Pig iron

(3) Cast iron (4) Magnetite

వ్యాపార ఐరన్ యొక్క అతి శుద్ధమైన రూపము

(1) చేత ఇనుము (2) దుక్క ఇనుము

(3) పోత ఇనుము (4) మాగ్నటైట్



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

10. Which one of the following statement is not correct about reactions of carbon compounds?
   (1) Gattermann - Koch synthesis involves conversion of benzene to benzaldehyde using CO and HCl in the presence of $AlCl_3$ / CuCl catalyst.
   (2) Lucas test involves a reaction between an alcohol and zinc chloride in concentrated HCl to differentiate primary, secondary or tertiary alcohol.
   (3) An $S_N2$ reaction between an $RO^-$ and $R-CH_2-X$ to give $R-O-CH_2R$ is called Williamson synthesis.
   (4) In $S_N1$ reactions of alkyl halides, the solvent should be least polar with lower dielectric constant.

   క్రింది వానిలో కర్బన సంయోగ పదార్థాల చర్యలకు సంబంధించి సరికాని వివరణ ఏది?
   (1) గట్టర్‌మాన్-కోచ్ సంశ్లేషణలో బెంజీన్‌ను బెంజాల్డిహైడ్‌గా మార్చడానికి $AlCl_3$ / CuCl ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి బెంజీన్‌ను CO, HCl లతో చర్య జరుపుతారు.
   (2) ప్రైమరీ, సెంకడరీ లేదా టెర్షియరీ ఆల్కహాల్‌ను వేరుగా గుర్తించడానికి జింక్‌క్లోరైడ్, గాఢ HCl జరిపే చర్యను లూకాస్ పరీక్ష అంటారు.
   (3) $RO^-$, $R-CH_2-X$ ల మధ్య $S_N2$ చర్యా విధానంలో $R-O-CH_2R$ ఏర్పడే చర్యను విలియంసన్ సంశ్లేషణ అంటారు.
   (4) ఆల్కైల్ హాలైడ్‌లు $S_N1$ చర్యా విధానంలో చర్య జరపడానికి డైఎలక్ట్రిక్ స్థిరాంకం తక్కువగా ఉండే అతి తక్కువ ధృవద్రావణులు సరియైనవి.

11. Assertion (A): Sorting out of the individuals with useful variations from a heterogenous populations by nature is called Natural Selection.
   Reason (R): Useful variations appear in every generation and are inherited from one generation to other. These variations accumulate by number of generations. Thus, the variations are so prominent that individual change into a new species.
   (1) Both (A) and (R) are correct; (R) is correct explanation for (A).
   (2) Both (A) and (R) are correct; (R) is not correct explanation for (A).
   (3) (A) is correct and (R) is not correct.
   (4) (A) is not correct and (R) is correct.

   నిశ్చితము (A): విభిన్న లక్షణాలు గల జనాభాల నుంచి అనుకూల వైవిధ్యాలు కల జీవుల ఎంపికను ప్రకృతివరణం అంటారు.
   కారణం (R): అనుకూల వైవిధ్యాలు ప్రతితరంలో కన్పిస్తాయి. అవి ఒక తరం నుంచి ఇంకొక తరానికి సంక్రమిస్తాయి. అనేక తరాలుగా ఈ ప్రక్రియ జరగటం వలన ఈ వైవిధ్యాలు సంచితం అవుతాయి. ఈ వైవిధ్యాలు ప్రముఖమై, ఆ జీవులు ఒక కొత్త జాతిగా రూపొందుతాయి.
   (1) (A) మరియు (R) రెండూ సరియైనవి; (R) అనేది (A) కు సరియైన వివరణ.
   (2) (A) మరియు (R) రెండూ సరియైనవి; (R) అనేది (A) కు సరియైన వివరణ కాదు.
   (3) (A) సరియైనది మరియు (R) సరియైనది కాదు.
   (4) (A) సరియైనది కాదు మరియు (R) సరియైనది.



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

12. Assertion (A): The amount of DNA present in somatic cell depends on the phase of the cell cycle.

Reason (R): Telophase and $G_1$ phase nuclei contain only half (as 2c) the amount of DNA found in the prophase; $G_2$ phase and metaphase cells represent 4c.

(1) Both (A) and (R) are correct; (R) is correct explanation for (A).

(2) Both (A) and (R) are correct; (R) is not correct explanation for (A).

(3) (A) is correct and (R) is not correct.

(4) (A) is not correct and (R) is correct.

నిశ్చితము (A): శాఖీయ కణములోని DNA మొత్తం కణ చక్రములోని వివిధ దశలపై ఆధారపడి ఉంటుంది.

కారణం (R): అంత్యదశ మరియు $G_1$ దశనందు కేంద్రములో ప్రథమ దశలోని DNA మొత్తములో సగము (as 2c) ఉంటుంది. $G_2$ దశ మరియు మధ్యస్థదశలో అది 4c గా ఉంటుంది.

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి; (R) అనేది (A) కు సరియైన వివరణ.

(2) (A) మరియు (R) రెండూ సరియైనవి; (R) అనేది (A) కు సరియైన వివరణ కాదు.

(3) (A) సరియైనది మరియు (R) సరియైనది కాదు.

(4) (A) సరియైనది కాదు మరియు (R) సరియైనది.

---

13. Identify the exploitation efficiency in an ecosystem among the following.

(1) $\frac{\text{Production}}{\text{Assimilation}}$

(2) $\frac{\text{Production}}{\text{Ingestion}}$

(3) $\frac{\text{Consumer productivity}}{\text{Prey production}}$

(4) $\frac{\text{Ingestion of food}}{\text{Prey production}}$

క్రింది వానిలో ఆవరణ వ్యవస్థలోని వినియోగ సామర్థ్యంను గుర్తించుము.

(1) $\frac{\text{ఉత్పత్తి}}{\text{సమీకరణ}}$

(2) $\frac{\text{ఉత్పత్తి}}{\text{నోటి ద్వారా తీసుకోవటం}}$

(3) $\frac{\text{వినియోగదారు ఉత్పాదకత}}{\text{ఎరజీవుల ఉత్పత్తి}}$

(4) $\frac{\text{ఆహారం నోటి ద్వారా తీసుకోవటం}}{\text{ఎరజీవుల ఉత్పత్తి}}$

---



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

14. What is the origin of replication?
(1) The specific DNA sequence which is responsible for initiating replication
(2) Identification and eliminating the non transformants
(3) Unfolding of a protein
(4) Single strand of nucleotides that extends from an end of a fragment of DNA

ప్రతికృతి ఆవిర్భావ స్థానాలు అనగా
(1) ప్రతికృతి ప్రారంభించే విశిష్టమైన వరుసక్రమం కల్గిన DNA
(2) పరివర్తకాలు కాని వానిని గుర్తించి వేరుచేయుట
(3) ప్రొటీను శృంఖలాలను వదులు చేయుట
(4) ఒక DNA తునక చివర కల ఒకే పోగు గల్గిన న్యూక్లియోటైడ్

15. In sewage treatment, the following is put into anaerobic sludge digestion
(1) Effluents of primary treatment (2) Primary sludge
(3) Debris (4) Activated sludge

మురుగు నీరు పరిశుద్ధి పరిచే క్రమంలో అవాయుసహిత ఘనపదార్థాన్ని ఈ రూపంలో పంపుతారు.
(1) ప్రాథమిక శుద్ధి విధానంలోని ద్రవ వ్యర్థం (2) ప్రాథమిక ఘన పదార్థం
(3) శిథిలాలు (4) ఉత్తేజిత ఘన పదార్థం

16. Match the following.

| List-I | | List-II | |
|---|---|---|---|
| a) | Calciferol | i) | Pellagra |
| b) | Niacin | ii) | Rickets |
| c) | Thiamin | iii) | Xeropthalmia |
| d) | Retinol | iv) | Beri beri |

క్రింది వానిని జతపరుచుము.

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | కాల్సిఫెరాల్ | i) | పెల్లాగ్రా |
| b) | నియాసిన్ | ii) | రికెట్స్ |
| c) | థయమిన్ | iii) | గ్జీరాప్తాల్మియా |
| d) | రెటినాల్ | iv) | బెరిబెరి |

The correct answer is :
సరియైన సమాధానము :
(1) a-i, b-iv, c-iii, d-ii
(2) a-iv, b-iii, c-ii, d-i
(3) a-ii, b-i, c-iv, d-iii
(4) a-ii, b-iii, c-i, d-iv



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

17. A colour blind man married a woman who is the daughter of a colour blind father and a homozygous mother with normal vision. What are the chances of their daughters being colour blind?

ఒక వర్ణాంధత్వ పురుషుడు, వర్ణాంధత్వ తండ్రికి-సాధారణ దృష్టికల సమయుగ్మజ తల్లికి కలిగిన కుమార్తెను వివాహమాడితే వారికి కలిగే ఆడపిల్లల్లో ఎంత శాతం వర్ణాంధత్వం ఉండవచ్చు?

(1) 25% (2) 50% (3) 75% (4) 100%

18. Study the following and identify the correct statements.

I) Water hyacinth is called terror of Bengal.
II) Scrubbers are used to control the heavy metal pollution.
III) UV-B rays cause snow blindness.
IV) Electrostatic precipitators are used to control harmful gases of automobile exhausts.

క్రింది వాటిని అధ్యయనం చేసి సరైన అంశాలు గుర్తించండి.

I) నీటి హైయాసింత్‌ను టెర్రర్ ఆఫ్ బెంగాల్ అంటారు.
II) భారలోహాల కాలుష్య నియంత్రణకు స్క్రబ్బర్లు వాడతారు.
III) UV-B కిరణాల వలన స్నో బ్లైండ్‌నెస్ కలుగుతుంది.
IV) మోటారు వాహనాల పొగలో ఉండే హానికర వాయువుల నియంత్రణకు ఎలక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటర్లు వాడతారు.

(1) I, III (2) II, IV (3) II, III (4) III, IV

19. From the following, pick up the correct combinations :

| S.No. | Endocrine gland | Hormone | Abnormality due to over secretion or under secretion |
|---|---|---|---|
| I | Thyroid gland | Calcitonin | Dwarfism |
| II | Parathyroid glands | Parathormone | Tetany |
| III | Adrenal glands | Glucocorticoids | Addison's disease |
| IV | Pancreas | Insulin | Diabetes insipidus |

క్రింది వాని నుండి సరైన మేళవింపులను గుర్తించండి :

| వ.సం. | అంతస్రావీయ గ్రంథి | హార్మోను | అధిక లేక అల్ప స్రావం వల్ల కలిగే అసాధారణ స్థితి |
|---|---|---|---|
| I | అవటు గ్రంథి | కాల్సిటోనిన్ | మరుగుజ్జు తనం |
| II | అవటువటు గ్రంథులు | పారాథార్మోన్ | ధనుర్వాతం |
| III | అధివృక్క గ్రంథులు | గ్లూకోకార్టికాయిడ్‌లు | ఎడిసన్ వ్యాధి |
| IV | క్లోమం | ఇన్సులిన్ | డయాబిటిస్ ఇన్‌సిపిడస్ |

(1) I, II (2) II, IV (3) II, III (4) I, III



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

20. Match the following.

| | List-I | | List-II |
|---|---|---|---|
| a) | Typhoid | i) | *Vibrio cholera* |
| b) | Pneumonia | ii) | *Corynebacterium* |
| c) | Cholera | iii) | *Salmonella typhi* |
| d) | Diptheria | iv) | *Haemophilus influenzae* |

క్రింది వానిని జతపరుచుము.

| | జాబితా - I | | జాబితా - II |
|---|---|---|---|
| a) | టైఫాయిడ్ | i) | విబ్రియో కలరా |
| b) | న్యుమోనియా | ii) | కొరినిబాక్టీరియం |
| c) | కలరా | iii) | సాల్మోనెల్లా టైఫి |
| d) | డిఫ్తీరియా | iv) | హిమోఫిలస్ ఇన్ఫ్లూయెంజా. |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-iii, b-iv, c-i, d-ii
(2) a-ii, b-iii, c-i, d-iv
(3) a-iii, b-i, c-ii, d-iv
(4) a-iv, b-ii, c-iii, d-i

21. According to the IMF World Economic outlook report, October 2022, the Global Economic growth forecasted for 2022 and 2023 respectively.

అక్టోబర్ 2022, IMF ఎకనామిక్ అవుట్‌లుక్ రిపోర్టు ప్రకారం 2022 మరియు 2023 లకు అంచనా వేయబడిన ప్రపంచ ఆర్థిక వృద్ధి వరుసగా

(1) 3.2% & 2.7% (2) 2.7% & 3.2% (3) 6.0% & 4.7% (4) 4.7% & 6.0%

22. Match the following Cinema Awards with their Best movies.

| | List-I | | List-II |
|---|---|---|---|
| a) | Canes - 2022 | i) | CODA |
| b) | 52nd IFFI | ii) | Triangle of Sadness |
| c) | BAFTA - 2022 | iii) | Ring Wandering |
| d) | 94th Oscar | iv) | The Power of the Dog |

ఈ క్రింది సినిమా అవార్డులను వాటి ఉత్తమ చిత్రాలతో జతపరచండి.

| | జాబితా - I | | జాబితా - II |
|---|---|---|---|
| a) | కేన్స్ - 2022 | i) | కోడా |
| b) | 52వ IFFI | ii) | ట్రయాంగిల్ ఆఫ్ శాడ్‌నెస్ |
| c) | BAFTA - 2022 | iii) | రింగ్ వాండరింగ్ |
| d) | 94వ ఆస్కార్ | iv) | ద పవర్ ఆఫ్ ద డాగ్ |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-iv, b-ii, c-iii, d-i
(2) a-ii, b-iii, c-iv, d-i
(3) a-iii, b-ii, c-iv, d-i
(4) a-iv, b-iii, c-i, d-ii



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

23. Match the following Indexes/Reports with the India rank.

| List-I | | List-II |
|---|---|---|
| a) World Press Freedom Index - 2022 | i) | 136 |
| b) World Happiness Report - 2022 | ii) | 135 |
| c) Human Development Index - 2022 | iii) | 150 |
| d) Global Gender Gap Report - 2022. | iv) | 132 |

క్రింద ఇవ్వబడిన సూచీలు/నివేదికలను ఇండియా ర్యాంకుతో జతపరచండి.

| జాబితా - I | | జాబితా - II |
|---|---|---|
| a) వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ - 2022 | i) | 136 |
| b) వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ - 2022 | ii) | 135 |
| c) మానవ అభివృద్ధి సూచిక - 2022 | iii) | 150 |
| d) ప్రపంచ లింగ వ్యత్యాస సూచిక - 2022 | iv) | 132 |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-iii, b-ii, c-iv, d-i
(2) a-i, b-iii, c-ii, d-iv
(3) a-iii, b-iv, c-ii, d-i
(4) a-iii, b-i, c-iv, d-ii

24. In January 2022 India and Nepal signed a MoU for the construction of bridge over the following river at Dharchula.

(1) Mahakali (2) Mechi (3) Gandaki (4) Koshi

ధార్‌చూలా వద్ద ఈ క్రింది నదిపై వంతెన నిర్మాణానికి ఇండియా మరియు నేపాల్‌లు 2022 జనవరిలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసాయి.

(1) మహాకాళీ (2) మేచి (3) గండకి (4) కోసీ

25. LVM3-M2 successfully placed 36 satellites in orbit. Correct sentences regarding this are

a) This is the first New Space India Ltd. Mission with LVM3.
b) One Web limited is a Network Access Associate.
c) 36 satellites weigh - 644 kg.
d) LVM3-M2 weight - 5796 kg.

(1) (a), (c) and (d) only
(2) (a), (b) and (c) only
(3) (c) and (d) only
(4) (a) and (b) only

LVM3-M2 వాహకనౌక 36 కృత్రిమ ఉపగ్రహాలను కక్ష్యలో దిగ్విజయంగా ప్రవేశ పెట్టినది. దీనికి సంబంధించి సరియైన వాక్యాలు

a) ఇది LVM3 తో న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ మొదటి మిషన్
b) వన్‌వెబ్ లిమిటెడ్ అనేది ఒక నెట్‌వర్క్ ఏక్సెస్ అసోసియేట్.
c) 36 ఉపగ్రహాల బరువు - 644 kg.
d) LVM3-M2 బరువు - 5796 kg.

(1) (a), (c) మరియు (d) మాత్రమే
(2) (a), (b) మరియు (c) మాత్రమే
(3) (c) మరియు (d) మాత్రమే
(4) (a) మరియు (b) మాత్రమే



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

26. The Prime Minister of England at the time of Queen Elizabeth II's death.
(1) Boris Johnson (2) Liz Truss (3) Theresa Mary (4) David Cameron
క్వీన్ ఎలిజబెత్-II మరణించే సమయానికి ఇంగ్లాండ్ ప్రధానమంత్రి
(1) బోరిస్ జాన్సన్ (2) లిజ్ ట్రస్ (3) థెరిసా మేరీ (4) డేవిడ్ కామరూన్

27. Choose the correct statements with reference to the Union Budget 2022-23.
a) One class - One TV channel programme of PM eVIDYA to be expanded to 200 TV channels.
b) 500 new generation Vande Bharat Trains to be manufactured during the next three years.
c) 100 percent of 1.5 lakh post offices to come on the core banking system.
d) A network of 32 tele-mental health centres of excellence will be set up.
(1) (a) and (d) only (2) (a) and (c) only
(3) (a), (b) and (c) only (4) (a), (b) and (d) only
యూనియన్ బడ్జెట్ 2022-23 కి సంబంధించి సరైన వ్యాఖ్యలను ఎంచుకోండి.
a) PM eVIDYA కు చెందిన ఒక తరగతి-ఒక TV ఛానెల్ ప్రోగ్రామ్ 200 TV ఛానెల్‌లకు విస్తరించబడుతుంది.
b) రాబోయే మూడేళ్ళలో 500 కొత్త తరం వందేభారత్ రైళ్లను తయారు చేయనున్నారు.
c) 1.5 లక్షల పోస్టాఫీసులను 100 శాతం కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌లో చేర్చడం జరుగుతుంది.
d) 32 టెలీ-మెంటల్ హెల్త్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయబడుతుంది.
(1) (a) మరియు (d) మాత్రమే (2) (a) మరియు (c) మాత్రమే
(3) (a), (b) మరియు (c) మాత్రమే (4) (a), (b) మరియు (d) మాత్రమే

28. In August 2022 Supreme Court declared that Section 3(2) of the Benami Transactions (Prohibition) Act 1988 as unconstitutional. Section 3(2) of this act gives provision of the following punishment.
(1) Three years maximum imprisonment or fine or both.
(2) Properties held benami shall be subject to confiscation by Authority.
(3) Maximum 12 years imprisonment (or) fine.
(4) Maximum 5 years imprisonment and confiscation of properties.
ఆగస్టు 2022లో సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసిన బినామి లావాదేవీల (నిషేధ) చట్టం-1988 లో సెక్షన్ 3(2) ఈ క్రింది శిక్షను విధించేందుకు వీలు కల్పిస్తుంది.
(1) మూడేళ్ళ గరిష్ఠ జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండింటిని కలిపి
(2) బినామి ఆస్తుల జప్తునకు అధికారం
(3) పన్నెండేళ్ళ గరిష్ఠ జైలుశిక్ష (లేదా) జరిమానా
(4) గరిష్ఠంగా ఐదేళ్ళ జైలుశిక్ష మరియు ఆస్తుల జప్తు

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

29. Match the following players with their sport event participated in Common Wealth Games - 2022.

| List-I | | List-II | |
|---|---|---|---|
| a) | Saurav Ghoshal | i) | Table Tennis |
| b) | Sharath Kamal | ii) | Judo |
| c) | Lakshya Sen | iii) | Squash |
| d) | Vijay Kumar Yadav | iv) | Badminton |

కామన్ వెల్త్ గేమ్స్-2022లో పాల్గొన్న క్రీడాకారులను వారు పాల్గొన్న క్రీడాంశాలతో జతపరచండి.

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | సౌరవ్ ఘోషల్ | i) | టేబుల్ టెన్నిస్ |
| b) | శరత్ కమల్ | ii) | జూడో |
| c) | లక్ష్య సేన్ | iii) | స్క్వాష్ |
| d) | విజయ్ కుమార్ యాదవ్ | iv) | బాడ్మింటన్ |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-iii, b-ii, c-iv, d-i
(2) a-ii, b-iii, c-i, d-iv
(3) a-iii, b-i, c-iv, d-ii
(4) a-i, b-ii, c-iii, d-iv

30. Match the following books with the respective Authors.

| List-I | | List-II | |
|---|---|---|---|
| a) | A New India : Selected Writings 2014-2019 | i) | Dalai Lama and Desmond Tutu |
| b) | The Little Book of Joy | ii) | Arun Jaitley |
| c) | The Struggle for Police Reforms in India | iii) | Vinit Karnik |
| d) | Business of Sports - The Winning Formula for Success | iv) | Prakash Singh |

ఈ క్రింది పుస్తకాలను వాటి రచయిత(లు)లతో జతపరచండి.

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | ఎ న్యూ ఇండియా : సెలెక్టెడ్ రైటింగ్స్ 2014-2019 | i) | దలైలామా మరియు డెస్మండ్ టుటు |
| b) | ద లిటిల్ బుక్ ఆఫ్ జాయ్ | ii) | అరుణ్ జైట్లీ |
| c) | ద స్ట్రగుల్ ఫర్ పోలీస్ రిఫార్మ్స్ ఇన్ ఇండియా | iii) | వినిత్ కర్ణిక్ |
| d) | బిజినెస్ ఆఫ్ స్పోర్ట్స్ - ది విన్నింగ్ ఫార్ములా ఫర్ సక్సెస్ | iv) | ప్రకాశ్ సింగ్ |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-ii, b-iii, c-i, d-iv
(2) a-ii, b-i, c-iv, d-iii
(3) a-i, b-ii, c-iii, d-iv
(4) a-iv, b-iii, c-ii, d-i

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

31. The following was not initiated in the Quad-22 Summit held in Tokyo on 24th May 2022.
(1) Q-CHAMP (Quad Climate Change Action and Mitigation Package)
(2) HADR (Humanitarian Assistance and Disaster Relief)
(3) IPMDA (Indo-Pacific Partnership for Maritime Domain Awareness)
(4) GISRS (Global Influenza Surveillance and Response System)
ఈ క్రింది వానిలో 24 మే 2022 న టోక్యోలో జరిగిన Quad-22, శిఖరాగ్ర సమావేశంలో ప్రారంభించబడనిది.
(1) Q-CHAMP (క్వాడ్ క్లైమేట్ ఛేంజ్ యాక్షన్ అండ్ మిటిగేషన్ ప్యాకేజ్)
(2) HADR (హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్ అండ్ డిజాస్టర్ రిలీఫ్)
(3) IPMDA (ఇండో-పసిఫిక్ పార్టనర్‌షిప్ ఫర్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్)
(4) GISRS (గ్లోబల్ ఇన్‌ఫ్లుయెంజా సర్వైలెన్స్ అండ్ రెస్పాన్స్ సిస్టమ్)

32. Choose the correct statements with reference to I2U2 Summit 2022.
a) The first leaders Summit of I2U2 was held physically on 14th July 2022.
b) Prime Minister Narendra Modi hosted I2U2 Summit.
c) They have agreed to increase joint investment in the areas of water, energy and transport.
d) They have agreed to increase joint investment in the areas of space, health and food security.
(1) (a) and (b) only (2) (a), (b) and (c) only
(3) (a), (b) and (d) only (4) (c) and (d) only
I2U2 సదస్సు 2022 కు సంబంధించి సరైన వ్యాఖ్యలను ఎంచుకోండి.
a) I2U2 మొదటి నాయకుల సదస్సు భౌతికంగా 14 జులై 2022 న జరిగింది.
b) ప్రధానమంత్రి నరేంద్రమోదీ I2U2 శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇచ్చారు.
c) జలం, శక్తి మరియు రవాణా రంగాలలో సంయుక్త పెట్టుబడులు పెంపు చేయడానికి వారు అంగీకరించారు.
d) అంతరిక్షం, ఆరోగ్యం మరియు ఆహార భద్రత రంగాలలో సంయుక్త పెట్టుబడులను పెంపు చేయడానికి వారు అంగీకరించారు.
(1) (a) మరియు (b) మాత్రమే (2) (a), (b) మరియు (c) మాత్రమే
(3) (a), (b) మరియు (d) మాత్రమే (4) (c) మరియు (d) మాత్రమే

33. The first Indian has been selected for the prestigious Boltzmann Medal-2022 awarded by the International Union of Pure and Applied Physics.
(1) Gautam Menon (2) Sriram Ramaswamy
(3) Arindam Ghosh (4) Deepak Dhar
ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లైడ్ ఫిజిక్స్ ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మకమైన బోల్ట్‌మాన్ మెడల్ - 2022 కు ఎన్నికైన మొదటి భారతీయుడు.
(1) గౌతమ్ మీనన్ (2) శ్రీరామ్ రామస్వామి
(3) అరిందమ్ ఘోష్ (4) దీపక్ ధార్



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

34. Russia has claimed four regions of Ukraine following so-called referendum held in September 2022. The four regions are

(1) Kherson, Kyiv, Crimea and Donetsk
(2) Kharkiv, Donetsk, Luhansk and Kyiv
(3) Donetsk, Kherson, Luhansk and Zaporizhzhia
(4) Luhansk, Zaporizhzhia, Kharkiv and Crimea

సెప్టెంబర్ 2022 లో రష్యా రిఫరెండమ్ పేరుతో ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను తనవిగా ప్రకటించింది. ఆ నాలుగు ప్రాంతాలు

(1) ఖెర్సన్, కీవ్, క్రిమియా మరియు డోనెట్స్క్
(2) ఖర్కివ్, డోనెట్స్క్, లూహాన్స్క్ మరియు కీవ్
(3) డోనెట్స్క్, ఖెర్సన్, లూహాన్స్క్ మరియు జపోరిజియా
(4) లూహాన్స్క్, జపోరిజియా, ఖర్కివ్ మరియు క్రిమియా

35. The 38th Ministerial meeting of the Joint Rivers Commission of India and Bangladesh held in August 2022 had signed a MoU on the withdrawal of water from the following river

(1) Teesta
(2) Kushiyara
(3) Ganga
(4) Brahmaputra

ఆగష్టు 2022లో ఇండియా బంగ్లాదేశ్‌ల ఉమ్మడి నదుల కమిషన్ యొక్క 38వ మినిస్టీరియల్ సమావేశంలో ఈ క్రింది నది యొక్క నీటి వినియోగంపై అవగాహనా ఒప్పందం మీద సంతకాలు చేశారు.

(1) తీస్తా
(2) కుషియారా
(3) గంగా
(4) బ్రహ్మపుత్ర

36. "Resilient Democracies Statement 2022" was signed during the following Summit

(1) G7
(2) I2U2
(3) 14th BRICS
(4) SCO (Shangai Cooperation Organisation)

'రెసిలెంట్ డెమోక్రసీస్ స్టేట్‌మెంట్ 2022' ఈ క్రింది సదస్సులో సంతకాలు చేయబడింది.

(1) G7
(2) I2U2
(3) 14వ బ్రిక్స్
(4) SCO (షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్)



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

37. Choose the correct statements regarding Netaji Subhash Chandra Bose statue which was unveiled by the PM Narendra Modi at India Gate recently.

a) The unveiling of the statue of Netaji was accompanied to the tune of "Kadam Kadam Badhaye Jaa".
b) Height of the statue is 28 ft.
c) The team of sculptors for executing the statue was led by Ram V. Sutar.
d) A special 15 minute drone show on Netaji's life was projected at India Gate in the evening session.

(1) (a) and (b) only
(2) (a), (b) and (c) only
(3) (a), (b) and (d) only
(4) (c) and (d) only

ఇటీవల ప్రధాని నరేంద్రమోది ఇండియా గేటు వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ చేసారు. దీనికి సంబంధించి సరియైన వ్యాఖ్యలను ఎంపిక చేయండి.

a) నేతాజీ విగ్రహ ఆవిష్కరణ "కదమ్ కదమ్ బఢాయే జా" అనే ట్యూన్‌తో పాటు సాగింది.
b) విగ్రహం ఎత్తు 28 అడుగులు.
c) విగ్రహం తయారు చేయు శిల్పుల బృందానికి రామ్.వి. సుతార్ నాయకత్వం వహించారు.
d) నేతాజీ జీవితం మీద 15 నిమిషాల డ్రోన్ షోను సాయంత్రపు సమయంలో ఇండియా గేట్ వద్ద ప్రదర్శించారు.

(1) (a) మరియు (b) మాత్రమే
(2) (a), (b) మరియు (c) మాత్రమే
(3) (a), (b) మరియు (d) మాత్రమే
(4) (c) మరియు (d) మాత్రమే

38. For the year 2022, PM awards for Excellence in Public Administration aims to recognize the contribution of Civil Servants in promoting

a) Swachh Jal
b) Swasth Bharat
c) Quality Education
d) Digital Payments

2022 సంవత్సరానికి PM అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కొరకు ఈ క్రింది కార్యక్రమాలను ప్రోత్సహించడంలో సివిల్ సర్వెంట్స్ యొక్క కృషిని గుర్తిస్తారు.

a) స్వచ్ఛజల్
b) స్వాస్థ్ భారత్
c) నాణ్యమైన విద్య
d) డిజిటల్ చెల్లింపులు

(1) (a), (b) & (d)
(2) (b), (c) & (d)
(3) (a), (c) & (d)
(4) (a), (b) & (c)



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

39. As per the 'India State of Forest Report 2021' released in January 2022 by the Union Minister Bhupender Yadav, the top three States shown maximum increase in forest cover are, respectively

a) Andhra Pradesh
b) Telangana
c) Sikkim
d) Odisha

కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ జనవరి 2022 లో విడుదల చేసిన 'ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021' ప్రకారం అటవీ విస్తీర్ణంలో గరిష్ఠ పెరుగుదలను నమోదు చేసిన మొదటి మూడు రాష్ట్రాలు వరుసగా

a) ఆంధ్రప్రదేశ్
b) తెలంగాణ
c) సిక్కిం
d) ఒడిషా

(1) (c), (a) & (b)
(2) (b), (c) & (d)
(3) (c), (d) & (b)
(4) (a), (b) & (d)

40. Choose the correct statements from the following.

a) A rare pink diamond discovered in Angola in July 2022.
b) This pink diamond is named as Lulo Rose.
c) Weight of pink diamond is 43 grams.
d) It is the 5$^{th}$ largest diamond recovered from the Lulo mine.

(1) (a), (b) and (c) only
(2) (b), (c) and (d) only
(3) (a), (b) and (d) only
(4) (a), (c) and (d) only

ఈ క్రింది వానిలో సరైన వ్యాఖ్యలను ఎంచుకోండి.

a) అరుదుగా లభించే పింక్ డైమండ్‌ను అంగోలాలో జులై 2022న కనుగొన్నారు.
b) ఈ పింక్ డైమండ్‌కు లూలో రోజ్ అని నామకరణం చేశారు.
c) పింక్ డైమండ్ బరువు 43 గ్రాములు.
d) లూలో మైన్ నుండి వెలికితీసిన వాటిలో ఇది 5వ పెద్ద డైమండ్.

(1) (a), (b) మరియు (c) మాత్రమే
(2) (b), (c) మరియు (d) మాత్రమే
(3) (a), (b) మరియు (d) మాత్రమే
(4) (a), (c) మరియు (d) మాత్రమే



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

41. Choose the correct statements regarding the visit of Maldives President Solih to India in August 2022.

a) It is Solih's 2nd official visit to India.
b) On this occasion "India First Policy" is reaffirmed by the Prime Minister Narendra Modi.
c) Both leaders participated in the virtual "Pouring of the first concrete" ceremony of the Greater Male Connectivity Project.
d) Exchanged MoU's on disaster management and cyber security.

(1) (a) and (b) only
(2) (c) and (d) only
(3) (a), (b) and (c) only
(4) (a), (c) and (d) only

ఆగష్టు-2022లో మాల్దీవుల అధ్యక్షుడు సోలిహ్ భారత పర్యటనకు సంబంధించి సరైన వ్యాఖ్యలను ఎంచుకోండి.

a) ఇది భారతదేశానికి సోలిహ్ యొక్క 2వ అధికారిక పర్యటన.
b) ఈ సందర్భంగా "భారత్ మొదటి విధానం"ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు.
c) గ్రేటర్ మాలే అనుసంధాన ప్రాజెక్టుకు"ఆరంభ కాంక్రీటు పోత" కార్యక్రమంలో నాయకులిద్దరూ వర్చువల్ మాధ్యమం ద్వారా పాల్గొన్నారు.
d) విపత్తు నిర్వహణ మరియు సైబర్ భద్రతల మీద అవగాహన ఒప్పందాలను మార్పిడి చేసుకున్నారు.

(1) (a) మరియు (b) మాత్రమే
(2) (c) మరియు (d) మాత్రమే
(3) (a), (b) మరియు (c) మాత్రమే
(4) (a), (c) మరియు (d) మాత్రమే

42. Choose the correct sentence about "Matdata Junction".

(1) The programme was launched by Election Commission of India for voters awareness.
(2) The program started in Kendriya Vidyalayas to improve religious tolerance among students.
(3) C.M. Yogi Adityanath started this program which is similar to 'Mann Ki Baat'.
(4) This program is started in collaboration with Dooradarshan.

"మత్‌దాత జంక్షన్" గురించి సరియైన వాక్యమును ఎంపిక చేయండి.

(1) ఓటర్లలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చేత ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.
(2) విద్యార్థుల మధ్య మత సామరస్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం కేంద్రీయ విద్యాలయాలలో ప్రారంభించారు.
(3) "మన్ కీ బాత్" ను సరిపోలిన ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ప్రారంభించారు.
(4) దూరదర్శన్ సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు.



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

43. Which of the following is correct regarding Sustainable Mountain Development Summit (SMDC) - XI?

a) Theme is "Harnessing tourism for Sustainable Mountain Development".
b) Held during 6th October, 2022 to 9th October, 2022.
c) Prime Minister Shri Narendra Modi attended the inaugural session.
d) This summit held at Leh, Ladakh Union Territory.

(1) (a) and (d) only (2) (a), (b) and (c) only
(3) (c) and (d) only (4) (a) and (b) only

సుస్థిర పర్వతాభివృద్ధి శిఖరాగ్ర సదస్సు (SMDC) - XI కు సంబంధించి సత్యమైనవి గుర్తించండి.

a) "సుస్థిర పర్వతాభివృద్ధి కోసం పర్యాటకాన్ని వినియోగించుకోవడం" దీని ఇతివృత్తం.
b) 6 అక్టోబర్ 2022 నుండి 9 అక్టోబర్ 2022 వరకూ జరిగింది.
c) ప్రారంభకార్యక్రమానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ హాజరయ్యారు.
d) కేంద్రపాలిత ప్రాంతం లడఖ్‌లోని లేహ్‌లో ఈ సదస్సు నిర్వహించబడింది.

(1) (a) మరియు (d) మాత్రమే (2) (a), (b) మరియు (c) మాత్రమే
(3) (c) మరియు (d) మాత్రమే (4) (a) మరియు (b) మాత్రమే

---

44. Choose the incorrect statement regarding the Independence Day Celebrations 2022.

(1) A special youth exchange programme with 127 cadets/youth from 14 countries.
(2) Murals on kite flying are displayed at Mina Bazar.
(3) Wall hanging of Param Vir Chakra awardee from different States and Union territories adorned the walls of Red Fort.
(4) In mammoth art project of Kala Kumbh, 8 scrolls each of 75 meter long were displayed.

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 2022 కి సంబంధించి సరికాని వాక్యము ఎంపిక చేయండి.

(1) 14 దేశాల నుండి వచ్చిన 127 మంది కెడెట్/యూత్ ప్రత్యేక ఎక్స్ఛేంజ్ కార్యక్రమం.
(2) మీనాబజార్‌లో గాలిపటాల కుడ్య చిత్రాల ప్రదర్శన.
(3) ఎర్రకోట గోడలపై వివిధ రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పరమ వీరచక్ర అవార్డు గ్రహీతల చిత్ర పటాలను అలంకరించారు.
(4) కళాకుంభ్‌కు చెందిన మమ్మోత్ కళకు సంబంధించి ఒక్కొక్కటి 75 మీటర్ల పొడవైన 8 స్క్రోల్స్ ప్రదర్శించారు.

---

45. On September 17, 2022 PM Narendra Modi released Wild Cheetahs which had become extinct from India, in the following National Park.

(1) Kanha (2) Panna (3) Kaziranga (4) Kuno

భారతదేశంలో అంతరించిపోయిన అడవి చిరుతలను ప్రధాని నరేంద్రమోది సెప్టెంబర్ 17, 2022న ఈ క్రింది నేషనల్ పార్కులో విడుదల చేశారు.

(1) కన్హా (2) పన్నా (3) కజిరంగా (4) కునో



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

46. Which one of the following place yielded archaeological evidence of pit dwellings?
(1) Pallavaram (2) Mehargarh (3) Gufkral (4) Balakot
గుంతలలో నివాసమునకు సంబంధించిన పురావస్తు సాక్ష్యాలు ఏ ప్రాంతంలో కనిపిస్తాయి?
(1) పల్లవరం (2) మెహర్‌గర్ (3) గుఫ్‌క్రల్ (4) బాలాకోట్

47. Who was the officer in-charge of Pastoral Lands in Rigvedic period?
(1) Vrajapathi (2) Jiva gribha (3) Kulapa (4) Suta
ఋగ్వేద కాలంలో పచ్చిక బయళ్ళ మీద అధికారి ఎవరు?
(1) వ్రజపతి (2) జీవగ్రిభ (3) కులప (4) సుత

48. Identify the incorrect pair in the following.
(1) Ajitanatha - Elephant
(2) Naminatha - Blue Lotus
(3) Arishtanemi - Conch
(4) Vimalanatha - Buffalo
క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి.
(1) అజితనాథ - ఏనుగు
(2) నామినాథ - నీలికమలం
(3) అరిష్టనేమి - శంఖం
(4) విమలనాథ - గేదె

49. Match the following.

| List-I | | List-II | |
|---|---|---|---|
| a) | Deva Gupta | i) | ruler of Kamarupa and close friend of Harsha |
| b) | Sasanka | ii) | Harsha's brother-in-law |
| c) | Bhashkaravarman | iii) | ruler of Gauda who killed Harsha's brother |
| d) | Grahavarman | iv) | ruler of Malwa who killed Harsha's brother-in-law |

క్రింది వానిని జతపరచండి.

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | దేవగుప్తుడు | i) | కామరూప పాలకుడు మరియు హర్షుని స్నేహితుడు |
| b) | శశాంకుడు | ii) | హర్షుని బావ |
| c) | భాస్కరవర్మ | iii) | గౌడ పాలకుడు, హర్షుని సోదరుడిని చంపినవాడు |
| d) | గ్రహవర్మ | iv) | మాళ్వా పాలకుడు, హర్షుని బావను చంపినవాడు |

The correct answer is :
సరియైన సమాధానము :
(1) a-i, b-ii, c-iv, d-iii
(2) a-iv, b-ii, c-iii, d-i
(3) a-iv, b-iii, c-i, d-ii
(4) a-ii, b-i, c-iv, d-iii



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

50. Arrange the following South Indian rulers in chronological order.
i) Krishna I
ii) Kirti Varma I
iii) Mahendra Varma I
iv) Pulakesin I
క్రింది దక్షిణా పథపాలకులను కాలక్రమానుసారం అమర్చండి.
i) మొదటి కృష్ణుడు
ii) మొదటి కీర్తి వర్మ
iii) మొదటి మహేంద్రవర్మ
iv) మొదటి పులకేశి
(1) i, iv, iii, ii
(2) i, ii, iii, iv
(3) iv, iii, ii, i
(4) iv, ii, iii, i

51. Identify the correct pairs in the following.
a) Vasantarajiyam - Kumaragiri Reddy
b) Srungara Naishadham - Srinadha
c) Sahitya Chintamani - Pedakomati Vema Reddy
d) Vema Bhupala Charita - Vamana Bhatta Bana
క్రింది వానిలో సరిఅయిన జతలను గుర్తించండి.
a) వసంతరాజీయము - కుమారగిరి రెడ్డి
b) శృంగార నైషధము - శ్రీనాధుడు
c) సాహిత్య చింతామణి - పెదకోమటి వేమారెడ్డి
d) వేమ భూపాల చరిత - వామనభట్ట బాణుడు
(1) (a), (b) & (c)
(2) (a), (b), (c) & (d)
(3) (a) & (b)
(4) (a), (b) & (d)

52. Arrange the following travellers in the chronological order.
a) Sulaiman
b) Al-Masudi
c) Marco polo
d) Fernao Nuniz
క్రింది యాత్రికులను కాలానుక్రమంలో అమర్చుము.
a) సులేమాన్
b) అల్-మసూది
c) మార్కోపోలో
d) ఫెర్నావో న్యూనిజ్
(1) (d), (c), (b) & (a)
(2) (b), (d), (a) & (c)
(3) (a), (b), (c) & (d)
(4) (c), (a), (d) & (b)

53. Which one of the following Chalukyan inscription mentions the founder of the Kakatiya Dynasty?
(1) Palampet inscription
(2) Mangallu inscription
(3) Motupalli inscription
(4) Mangalagiri inscription
క్రింది వానిలో కాకతీయ మూలపురుషుడిని పేర్కొన్న చాళుక్య శాసనం ఏది?
(1) పాలంపేట శాసనం
(2) మాంగల్లు శాసనం
(3) మోటుపల్లి శాసనం
(4) మంగళగిరి శాసనం



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

54. Rani Avantibai Lodhi, who participated in 1857 Revolt belongs to which kingdom
(1) Khurda (2) Ramgarh (3) Nagaland (4) Jhansi
1857 తిరుగుబాటులో పాల్గొన్న రాణి అవంతిబాయిలోధి ఏ రాజ్య పాలకురాలు
(1) ఖుర్దా (2) రామ్‌ఘర్ (3) నాగాలాండ్ (4) ఝాన్సీ

55. Who made Bombay (Mumbai) as a major Commercial hub
(1) Job Chornock (2) Francis De
(3) Gerald Aumgrinen (4) Framcois Martin
బొంబాయి (ముంబాయి)ని వాణిజ్య కేంద్రంగా చేసినది ఎవరు?
(1) జోబ్ చార్నక్ (2) ఫ్రాన్సిస్ డే
(3) గెరాల్డ్ అంగియర్ (4) ఫ్రాంకోయిస్ మార్టిన్

56. Who is the author of 'Alangir nama'?
(1) Mirza Muhammad Qazim (2) Muhammad Souqi
(3) Bhim Sen (4) Khafi Khan
'ఆలంగీర్ నామా' రచయిత ఎవరు?
(1) మిర్జా మహమ్మద్ ఖాజిమ్ (2) మహమ్మద్ సౌఖి
(3) భీమ్ సేన్ (4) ఖాఫీ ఖాన్

57. Who translated books of the Brahmo Samaj into Tamil and Telugu?
(1) Kandukuri Veeresalingam (2) Chembeti Sridharalu Naidu
(3) Subramanya Bharati (4) Raghupati Venkataratnam Naidu
బ్రహ్మసమాజము గ్రంథాలను తమిళము, తెలుగు భాషలలో అనువదించిన వారు ఎవరు?
(1) కందుకూరి వీరేశలింగము (2) చెంబటి శ్రీధరాలు నాయుడు
(3) సుబ్రమణ్య భారతి (4) రఘుపతి వెంకటరత్నం నాయుడు

58. Identify the correct pairs in the following.
a) The Madras Labour Union - 1918
b) The All India Kisan Sabha - 1926
c) The All India Trade Union Congress - 1920
d) Bardoli Satyagraha - 1928
క్రింది వాటిలో సరియైన జతను గుర్తించండి.
a) ది మద్రాసు లేబర్ యూనియన్ - 1918
b) ది ఆల్ ఇండియా కిసాన్ సభ - 1926
c) ది ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ - 1920
d) బార్డోలి సత్యాగ్రహం - 1928
(1) (a), (b) & (c) (2) (a), (b), (c) & (d)
(3) (a), (c) & (d) (4) (b) & (d)

www.sakshieducation.com



Scanned with OKEN Scanner

59. Who among the following is not connected to Gadar Party.
a) Har Dayal b) Surya Sen
c) Sohan Singh Bhakna d) Bhai Paramanand
క్రింది వారిలో ఎవరు గదర్ పార్టీకి సంబంధించని వారు.
a) హరదయాల్ b) సూర్యసేన్
c) సోహాన్‌సింగ్ భక్న d) భాయ్ పరమానంద్
(1) a (2) b (3) c (4) d

60. Name the American Journalist that witnessed the Salt Satyagraha in 1930.
(1) Dominque Lapierre (2) Larry Collins
(3) Webb Miller (4) Jeff Thomson
1930 ఉప్పు సత్యాగ్రహాన్ని గమనించిన అమెరికన్ పాత్రికేయుడెవరు?
(1) డొమినిక్ లాపిరె (2) లారికోలిన్స్
(3) వెబ్ మిల్లెర్ (4) జెఫ్ థోమ్సన్

61. The shadow zone for both P and S waves during an earthquake is
(1) 105° to 145° from epicentre
(2) 90° to 180° from epicentre
(3) 35° to 75° from epicentre
(4) 165° to 220° from epicentre
భూకంప సమయములో P మరియు S తరంగాలు రెండింటికీ ఛాయా మండలంగా ఉండే ప్రాంతం
(1) భూకంప కేంద్రం నుండి 105° - 145° మధ్య ప్రాంతం
(2) భూకంప కేంద్రం నుండి 90° - 180° మధ్య ప్రాంతం
(3) భూకంప కేంద్రం నుండి 35° - 75° మధ్య ప్రాంతం
(4) భూకంప కేంద్రం నుండి 165° - 220° మధ్య ప్రాంతం

62. The state producing largest sealing wax in India
(1) Bihar (2) Andhra Pradesh (3) Uttar Pradesh (4) Haryana
భారతదేశంలో లక్కను అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం
(1) బీహార్ (2) ఆంధ్రప్రదేశ్ (3) ఉత్తరప్రదేశ్ (4) హర్యానా

63. Aus, Aman and Boro are crop varieties of
(1) Wheat (2) Bajra (3) Paddy (4) Jowar
ఔస్, అమన్ మరియు బోరో పంట రకాలు దేనికి చెందినది.
(1) గోధుమ (2) సజ్జ (3) వరి (4) జొన్న

64. The state having lowest area under forest
(1) Punjab (2) Haryana (3) Uttar Pradesh (4) Rajasthan
అత్యల్ప అటవీ విస్తీర్ణం కలిగిన రాష్ట్రం
(1) పంజాబ్ (2) హర్యానా (3) ఉత్తరప్రదేశ్ (4) రాజస్థాన్



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

65. From the following, choose the wrong pair of National Parks and States.
(1) Balapakram - Meghalaya (2) Bandipur - Bihar
(3) Dachigam - Jammu & Kashmir (4) Namdapha - Arunachal Pradesh
క్రింది వాటిలో జాతీయ పార్కులు మరియు రాష్ట్రాల సరికాని జతను గుర్తించుము.
(1) బలపక్రమ్ - మేఘాలయ (2) బందీపూర్ - బీహార్
(3) డచిగామ్ - జమ్ము & కాశ్మీర్ (4) నామ్‌దఫా - అరుణాచలప్రదేశ్

66. The Planetesimal Hypothesis is proposed by
(1) Kant (2) Laplace
(3) Jeans (4) Chamberlin-Moulton
గ్రహకాల పరికల్పనను ప్రతిపాదించినది ఎవరు
(1) కాంట్ (2) లాప్లేస్
(3) జీన్స్ (4) చాంబర్లిన్-మౌల్టన్

67. The period of the South West monsoon in India is as
(1) July to October (2) May to September
(3) June to September (4) June to October
భారతదేశంలో నైఋతి ఋతుపవన కాలం ఏది
(1) జులై నుండి అక్టోబర్ వరకు (2) మే నుండి సెప్టెంబర్ వరకు
(3) జూన్ నుండి సెప్టెంబర్ వరకు (4) జూన్ నుండి అక్టోబర్ వరకు

68. The river called as 'Dihang' in India is
(1) Ganga (2) Indus (3) Brahmaputra (4) Yamuna
భారతదేశంలో 'దిహాంగ్' అనే పేరుతో పిలువబడుతున్న నది
(1) గంగ (2) సింధు (3) బ్రహ్మపుత్ర (4) యమున

69. Match the following.

| List-I | | List-II | |
|---|---|---|---|
| a) | Titan | i) | Jupiter |
| b) | Ganemede | ii) | Mars |
| c) | Phobos | iii) | Neptune |
| d) | Triton | iv) | Saturn |

ఈ క్రింది వాటిని జతపర్చుము.

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | టైటాన్ | i) | గురుడు |
| b) | గనీమీడ్ | ii) | అంగారకుడు |
| c) | ఫోబోస్ | iii) | ఇంద్రుడు |
| d) | ట్రిటాన్ | iv) | శని |

The correct answer is :
సరియైన సమాధానము :
(1) a-ii, b-iii, c-i, d-iv (2) a-iv, b-i, c-ii, d-iii
(3) a-i, b-ii, c-iii, d-iv (4) a-iii, b-iv, c-i, d-ii



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

70. Gneiss, Marble, Quartzite and Schist are the examples of the following rocks.
(1) Metamorphic rocks (2) Igneous rocks
(3) Sedimentary rocks (4) Chemical rocks
నీస్, పాలరాయి, క్వార్ట్‌జైట్ మరియు షిస్ట్‌లు ఈ క్రింది వానిలో ఏ శిలలకు ఉదాహరణ.
(1) రూపాంతర శిలలు (2) అగ్ని శిలలు
(3) అవక్షేప శిలలు (4) రసాయన శిలలు

71. FFDA means
(1) Fish Foreign Development Area
(2) Fish Farmers Development Agency
(3) Free Fish Development Authority
(4) Fish Frame Development Area
ఎఫ్.ఎఫ్.డి.ఎ. అనగా
(1) విదేశీ మత్స్య చేపల అభివృద్ధి ప్రాంతము
(2) మత్స్యకారుల అభివృద్ధి సంస్థ
(3) మత్స్యకారుల ఉచిత అభివృద్ధి కేంద్రము
(4) మత్స్యకారుల అభివృద్ధి కేంద్రము

72. Khadar, Bangar soils are related to following these soils
(1) Alluvial soils (2) Red soils
(3) Black soils (4) Desert soils
ఖాదర్, భంగర్ అనేవి ఈ క్రింది ఏ నేలలకు చెందినవి
(1) ఒండ్రు నేలలు (2) ఎర్ర నేలలు
(3) నల్లరేగడి నేలలు (4) ఎడారి నేలలు

73. According to 2011 census, Scheduled Tribes population is absent in these States/Union Territories.
a) Pondicherry b) Haryana
c) Kerala d) Maharashtra
2011 జనాభా గణన ప్రకారం ఈ రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలలో షెడ్యూల్డ్ తెగల జనాభా లేదు
a) పాండిచ్చేరి b) హర్యానా
c) కేరళ d) మహారాష్ట్ర
(1) (a) & (b) (2) (b) & (c)
(3) (c) & (d) (4) (a) & (c)



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

74. Which of the following stretch is the longest waterway in India?
(1) Sadiya - Dhubri (2) Kottapuram - Kollam
(3) Kakinada - Puducherry (4) Allahabad - Haldia
క్రింద తెలిపిన వాటిలో ఏది భారతదేశంలో అత్యంత పొడవైన జల రవాణా మార్గం?
(1) సదియా - ధూబ్రి (2) కొట్టాపురం - కొల్లాం
(3) కాకినాడ - పుదుచ్చేరి (4) అలహాబాద్ - హల్దియా

75. Choose the incorrect statement.
(1) The temperature on 3rd January is slightly more than that of 4th July.
(2) The reflected amount of Sun's radiation from the earth's surface is called Albedo.
(3) All the weather and climatic changes take place in stratosphere.
(4) The Sun is directly overhead at noon on 21st June at 23.5°N.
క్రింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.
(1) జులై 4 ఉష్ణోగ్రత కన్నా జనవరి 3 ఉష్ణోగ్రత కొంచం ఎక్కువగా వుంటుంది.
(2) భూ ఉపరితలం నుండి ప్రతిబింబించే సౌర వికిరణాన్ని ఆల్బిడో అంటారు.
(3) అన్ని వాతావరణ మరియు శీతోష్ణస్థితి మార్పులు స్ట్రాటో ఆవరణంలో జరుగుతాయి.
(4) 23.5°N వద్ద 21 జూన్ న సూర్యుడు నడినెత్తిన వుంటాడు.

76. Identify the correct one relating to the tenure of Lok Sabha
(1) Cannot be extended under any circumstances
(2) Can be extended
(3) Can be extended by not exceeding one year at a time during the proclamation of emergency
(4) Can be extended by not exceeding 2 years at a time
లోక్ సభ గడువుకు సంబంధించి సరియైన వ్యాఖ్యను గుర్తించండి.
(1) ఎట్టి పరిస్థితులలోను గడువును పొడిగించలేము
(2) గడువును పొడిగించవచ్చు
(3) అత్యయిక పరిస్థితిలో ఒకేసారి 1 సంవత్సర కాలానికి మించకుండా పొడిగించవచ్చు
(4) ఒకే సారి రెండు సంవత్సరాల కాలానికి మించకుండా పొడిగించవచ్చు

77. If a new State in the Indian Union is to be created, which one of the following Schedules of the Constitution must be amended
(1) Fourth Schedule (2) Second Schedule
(3) Third Schedule (4) First Schedule
భారత సమాఖ్యలో ఒక క్రొత్త రాష్ట్రం ఏర్పాటు చెయ్యాలంటే రాజ్యాంగంలోని ఏ షెడ్యూలును సవరించాలి
(1) నాల్గవ షెడ్యూలు (2) రెండవ షెడ్యూలు
(3) మూడవ షెడ్యూలు (4) మొదటి షెడ్యూలు



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

78. Which of the following is NOT a feature of the Government of India Act, 1935?
(1) Dyarchy in the Provinces
(2) A Bi-cameral Legislature at the Provincial level
(3) Provincial Autonomy
(4) An All India Federation
క్రింది వానిలో భారత ప్రభుత్వ చట్టం-1935 యొక్క లక్షణం కానిది?
(1) ప్రావిన్సులలో ద్వంద్వ పాలన
(2) ప్రావిన్సులలో ద్విసభావిధానం
(3) ప్రావిన్సులకు స్వయం ప్రతిపత్తి
(4) భారత జాతీయ సమాఖ్య విధానము

79. The salaries and allowances of the Judges of High Court are charged on
(1) Consolidated Fund of India
(2) Consolidated Fund of the State
(3) Contingency Fund of India
(4) Contingency Fund of the State
రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలోని న్యాయమూర్తుల జీత భత్యాలు ఈ నిధి నుండి చెల్లిస్తారు
(1) భారత సంఘటిత నిధి
(2) రాష్ట్ర సంఘటిత నిధి
(3) భారత ఆగంతుక నిధి
(4) రాష్ట్ర ఆగంతుక నిధి

80. The State which has the largest number of seats reserved for Scheduled Tribes in Lok Sabha is
(1) Odisha
(2) Jharkhand
(3) Gujarat
(4) Madhya Pradesh
లోక్ సభలో షెడ్యూలు తెగల ప్రాతినిధ్యం అత్యధిక సంఖ్యలో కలిగి ఉన్న రాష్ట్రం
(1) ఒడిషా
(2) ఝార్ఖండ్
(3) గుజరాత్
(4) మధ్యప్రదేశ్

81. The following Schedule of the Indian Constitution contains provisions relating to Anti-Defection Act
(1) Second Schedule
(2) Fifth Schedule
(3) Eighth Schedule
(4) Tenth Schedule
భారత రాజ్యాంగంలో పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టంకు సంబంధించిన ప్రతిపాదనలు కలిగి ఉన్న షెడ్యూలు
(1) రెండవ షెడ్యూలు
(2) అయిదవ షెడ్యూలు
(3) ఎనిమిదవ షెడ్యూలు
(4) పదవ షెడ్యూలు



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

82. Who among the following became the Prime Minister of India without being earlier the Chief Minister of a State?

(1) Chandra Shekhar
(2) Morarji Desai
(3) Charan Singh
(4) Vishwanath Pratap Singh

భారత ప్రధాని కాక మునుపు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి నిర్వహించనివారు?

(1) చంద్రశేఖర్
(2) మొరార్జీ దేశాయ్
(3) ✓ చరణ్ సింగ్
(4) విశ్వనాథ్ ప్రతాప్ సింగ్

---

83. In the Interim Government formed in 1946, the Vice President of the Executive Council was

(1) C. Rajagopalachari
(2) Dr. S. Radhakrishnan
(3) Jawaharlal Nehru
(4) Dr. Rajendra Prasad

1946 వ సంవత్సరంలో ఏర్పాటయిన మధ్యంతర ప్రభుత్వంలోని కార్య నిర్వాహక మండలి ఉపాధ్యక్షులుగా ఉన్నవారు

(1) సి. రాజగోపాలాచారి
(2) డా॥ ఎస్. రాధాకృష్ణన
(3) జవహార్‌లాల్ నెహ్రూ
(4) ✓ డా॥ రాజేంద్రప్రసాద్

---

84. The Attorney-General of India is not a member in the Parliament, but he shall have the right to speak in Parliament under this article of the Constitution

(1) 88th Article
(2) 76th Article
(3) 75th Article
(4) 86th Article

రాజ్యాంగంలోని ఈ క్రింది అధికరణ ప్రకారం పార్లమెంటులో సభ్యుడు కానప్పటికీ భారత అటార్నీ జనరల్ పార్లమెంటులో ప్రసంగించే అధికారం కలిగి ఉన్నారు

(1) 88వ అధికరణం ✓
(2) 76వ అధికరణం
(3) 75వ అధికరణం
(4) 86వ అధికరణం

---

85. The election symbol of Mizo National Front in Mizoram is

(1) Umbrella
(2) Star
(3) Lion
(4) Kite

ఈ క్రింది వానిలో మిజోరాంలోని మిజో నేషనల్ ఫ్రంట్ పార్టీ ఎన్నికల గుర్తు

(1) గొడుగు
(2) నక్షత్రం
(3) సింహం
(4) గాలిపటం



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

86. The Constitutional Amendment Act that increased the seats of Lok Sabha from 525 to 545
(1) 21st Constitutional Amendment Act
(2) 24th Constitutional Amendment Act
(3) 25th Constitutional Amendment Act
(4) 31st Constitutional Amendment Act
ఈ క్రింది రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా లోక్ సభ స్థానాల సంఖ్యను 525 నుండి 545 కు పెంచటం జరిగినది
(1) 21వ రాజ్యాంగ సవరణ చట్టం
(2) 24వ రాజ్యాంగ సవరణ చట్టం
(3) 25వ రాజ్యాంగ సవరణ చట్టం
(4) 31వ రాజ్యాంగ సవరణ చట్టం

87. The Person with longest tenure as Speaker of Lok Sabha is
(1) G. V. Mavalankar (2) Balram Jakhar
(3) P. A. Sangma (4) Shivraj Patil
లోక్‌సభ స్పీకరుగా ఎక్కువ కాలం పని చేసిన వారు
(1) G. V. మౌలాంకర్ (2) బలరామ్ ఝక్కర్
(3) P. A. సంగ్మా (4) శివరాజ్ పాటిల్

88. A Writ to direct a public official or the Government NOT to enforce a law which is unconstitutional
(1) Certiorari (2) Quo Warranto (3) Prohibition (4) Mandamus
ప్రభుత్వ ఉద్యోగి లేదా ప్రభుత్వాన్ని రాజ్యాంగ వ్యతిరేక చట్టాల అమలును నిలిపివేయుటకు నిర్దేశించే రిట్
(1) సెర్షియోరారి (2) కోవారంటో (3) ప్రొహిబిషన్ (4) మాండమస్

89. The 73rd Constitutional Amendment Act added Eleventh Schedule to the Constitution that contains
(1) 18 Subjects (2) 29 Subjects (3) 22 Subjects (4) 21 Subjects
73వ రాజ్యాంగ సవరణ చట్టంతో రాజ్యాంగంలో చేర్చబడిన 11వ షెడ్యూలు నందు పొందుపర్చబడిన అంశాల సంఖ్య
(1) 18 అంశాలు (2) 29 అంశాలు (3) 22 అంశాలు (4) 21 అంశాలు

90. For the first time Indian Legislature was made as "Bi-cameral Legislature" under
(1) Govt. of India Act, 1861 (2) Govt. of India Act, 1892
(3) Govt. of India Act, 1909 (4) Govt. of India Act, 1919
భారతదేశంలో చట్ట సభను మొట్ట మొదటి సారిగా ద్వంద్వ సభలుగా మార్చిన చట్టం
(1) భారత ప్రభుత్వ చట్టం, 1861 (2) భారత ప్రభుత్వ చట్టం, 1892
(3) భారత ప్రభుత్వ చట్టం, 1909 (4) భారత ప్రభుత్వ చట్టం, 1919



www.sakshieducation.com
Scanned with OKEN Scanner

91. The Author of the Book "Poverty and Un-British Rule in India" is
(1) Dadabhai Naoroji (2) R.C. Dutt
(3) V.K.R.V. Rao (4) Dr. Bipin Chandra
"పావర్టి అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా" అనే పుస్తకాన్ని రచించిన వారు
(1) దాదాబాయి నౌరోజీ (2) ఆర్.సి.దత్తు
(3) వి.కె.ఆర్.వి.రావు (4) డా.బిపిన్ చంద్ర

92. Which one of the following is not a reason for agrarian distress in India?
(1) Unviable agriculture (2) Ineffective minimum support price
(3) Favourable terms of Trade (4) Rural indebtness
క్రింది వాటిలో భారత దేశంలో వ్యవసాయరంగ సంక్షోభానికి కారణం కానిది ఏది?
(1) గిట్టుబాటు కాని వ్యవసాయం (2) సమర్థం కాని కనీస మద్దతు ధరలు
(3) అనువైన వర్తక నిబంధనలు (4) గ్రామీణ రుణభారం

93. According to WTO, the Blue Box is
(1) Amber Box with conditions
(2) Green Box with conditions
(3) Red Box with conditions
(4) Combination of Green and Red Boxes with simple conditions
WTO ని అనుసరించి నీలి పెట్టె అనగా
(1) షరతులతో కూడిన అంబర్ పెట్టె
(2) షరతులతో కూడిన ఆకుపచ్చ పెట్టె
(3) షరతులతో కూడిన ఎరుపు పెట్టె
(4) సాధారణ షరతులతో కూడిన ఆకుపచ్చ మరియు ఎరుపు పెట్టెల కలయిక

94. Human life energy requirement in terms of calories as a measure of poverty in India was used for the first time by
(1) Ranga Rajan (2) Tendulkar
(3) Dandekar and Rath (4) Planning Commission
భారతదేశంలో పేదరికాన్ని కొలుచుటలో మానవ ప్రాణ శక్తికి అవసరమయ్యే పోషక విలువలను (calories) పరిగణనలోనికి తీసుకొని మొదటిసారిగా ఉపయోగించినవారు
(1) రంగరాజన్ (2) టెండుల్కార్
(3) దండేకర్ మరియు రథ్ (4) ప్రణాళిక సంఘం



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

95. Money Multiplier is defined as

(1) Reserve Money / Supply of Money

(2) Supply of Money / Reserve Money

(3) Reserve Money × Supply of Money

(4) $\frac{\text{Supply of Money} - \text{Reserves}}{\text{Reserves}}$

ద్రవ్య గుణకం ఏ విధంగా నిర్వచించబడింది

(1) నిల్వ ద్రవ్యం / ద్రవ్యం సప్లయ్

(2) ద్రవ్యం సప్లయ్ / నిల్వ ద్రవ్యం

(3) నిల్వ ద్రవ్యం × ద్రవ్యం సప్లయ్

(4) $\frac{\text{ద్రవ్యం సప్లయ్} - \text{నిల్వలు}}{\text{నిల్వలు}}$

96. Based on school education quality index 2021, the best and worst performing Indian States are

(1) Tamil Nadu, Jharkand
(2) Kerala, Bihar
(3) Kerala, Jharkand
(4) Tamil Nadu, Bihar

భారతదేశంలో 2021 సంవత్సరానికి సంబంధించిన విద్యా నాణ్యత సూచీననుసరించి చాలా చక్కగాను మరియు పేలవంగా పనిచేసిన రాష్ట్రాలు ఏమనగా

(1) తమిళనాడు, జార్ఖండ్
(2) కేరళ, బీహార్
(3) కేరళ, జార్ఖండ్
(4) తమిళనాడు, బీహార్

97. As per the Health Index (2021) released by the NITI Aayog, the top performing states are

(1) Kerala, Gujarat
(2) Kerala, Andhra Pradesh
(3) Kerala, Punjab
(4) Maharashtra, Andhra Pradesh

నీతీ ఆయోగ్ చే విడుదల చేయబడిన ఆరోగ్య సూచీ (2021) ననుసరించి మంచి పని తీరును కన్పరచిన రాష్ట్రాలు ఏమనగా

(1) కేరళ, గుజరాత్
(2) కేరళ, ఆంధ్రప్రదేశ్
(3) కేరళ, పంజాబ్
(4) మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్

98. The number of Public Sector Banks in India after merger during 2020 is

2020 సంవత్సరంలో భారతదేశంలో జరిగిన పబ్లిక్ రంగ బ్యాంకుల విలీనం తర్వాత ఎన్ని బ్యాంకులు ఉన్నాయి అనగా

(1) 10
(2) 12
(3) 13
(4) 14



www.sakshieducation.com

Scanned with OKEN Scanner

99. What are the two least performing states in India in the achievement of Sustainable Development Goals during the year 2020-21?

(1) Bihar, Jharkand (2) Bihar, Uttar Pradesh

(3) Uttar Pradesh, Uttara Khand (4) Bihar, Rajasthan

క్రింది వాటిలో ఏ రెండు రాష్ట్రాలు 2020-21 సంవత్సరంలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించుటలో చివరి రెండు స్థానాల్లో ఉన్నాయి?

(1) బీహార్, జార్ఖండ్ (2) బీహార్, ఉత్తరప్రదేశ్

(3) ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖాండ్ (4) బీహార్, రాజస్థాన్

100. Pradhan Mantri Matsya Sampada Yojana (PMMSY 2020) intends to increase the productivity of acquaculture to

(1) 5 tones / hectare (2) 6 tons / hectare

(3) 8 tons / hectare (4) 10 tons / hectare

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (PMMSY 2020) ననుసరించి దేశంలో మత్స్య ఉత్పత్తుల ఉత్పాదకతను ఏ మేరకు పెంచాలని ఉద్దేశించబడింది అనగా

(1) 5 టన్నులు / హెక్టారు (2) 6 టన్నులు / హెక్టారు

(3) 8 టన్నులు / హెక్టారు (4) 10 టన్నులు / హెక్టారు

□□□□□

www.sakshieducation.com



Scanned with OKEN Scanner